


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :172 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 24 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :172 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 24 FEBRUARY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు...

## అధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష

- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- నేడు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలందరూ సభకు రావాలన్న స్పీకర్ అయ్యన్న
- ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు నేడు (ఫిబ్రవరి 24) తెరలేవనుంది. ఈ నేపథ్యంలో, అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే సందర్శకులను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించబోరని వెల్లడించారు. అసెంబ్లీ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను ఆదేశించారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ ను, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్ ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేడు పరిశీలించారు.

## సాధారణ ఎమ్మెల్యేగా జగన్ గేట్-4 నుంచి నడుచుకుంటూ వెళతారా?

- నేడు నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ప్రతిపక్ష నేత హోదా లేని జగన్
- ప్రొటోకాల్ ప్రకారం గేట్ 4 నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి



**పెన్ పవర్ డెస్క్:**నేడు నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఈ సమావేశాలకు వైసీపీ అధినేత జగన్ తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా లేదనే విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు ఆయన ఒక సాధారణ ఎమ్మెల్యేగానే హాజరవుతున్నారు.

అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేవాళ్లందరూ ప్రొటోకాల్ ప్రకారం వారికి కేటాయించిన గేట్ల నుంచి లోపలకు రావాల్సి ఉంటుంది. గేట్ నెంబర్ 1 నుంచి గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ తదితరులు లోపలకు వస్తారు. గేట్ నెంబర్ 2 నుంచి మంత్రులు వస్తారు. గేట్ నెంబర్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నడుచుకుంటూ లోపలకు రావాల్సి ఉంటుంది.

జగన్ సాధారణ ఎమ్మెల్యే కావడంతో ఆయన గేట్ నెంబర్ 4 నుంచి నడుచుకుంటూ రావాల్సి ఉంటుంది. ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మరోవైపు,

వివరాలు 2లో..

## చంద్రబాబు కియా తెచ్చారు... లోకేశ్ టెస్లా తెస్తారు



- త్వరలో భారత్ లోకి టెస్లా ఎంట్రీ
- ఉద్యోగులను నియమించుకుంటున్న ఈవీ కంపెనీ
- కియా మనది... టెస్లా కూడా మనదే అంటూ వాసంశెట్టి సుభాష్ ట్వీట్

వివరాలు 2లో..

## రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది



- ఏపీలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్న షర్మిల
- నష్టాల ఘాటుకు మిర్చి రైతు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని ఆవేదన
- కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లతో కారం కొడుతోందని ఆగ్రహం

వివరాలు 2లో..

అమృతమూర్తికి అశ్రునివాళి



మాకు ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి
మా అభివృద్ధికి బాటలు వేసిన ఆదర్శమూర్తి
మాకు స్ఫూర్తి ప్రదాత, అలుపెరుగని శ్రమజీవి
మా మాతృమూర్తి శ్రీమతి కడియాల లక్ష్మీకాంతమ్మగారు
తేది.12-02-2025 న స్వర్గస్తులైనారని
తెలియజేయుటకు చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

కడియాల రామమోహనరావు
మరియు కుటుంబసభ్యులు

కీ॥శే॥ శ్రీమతి కడియాల లక్ష్మీకాంతమ్మగారు

పెద్దకర్మ: 24-02-2025
Flat No. 405, S.S.V. Royal Apartment, Sector-11
MVP COLONY, Visakhapatnam

## ఎడిటర్ వ్యూ

# నాదెండ్ల మీద నారాజ్ గా ఉన్నారా?

ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మీద జనసేన కీలక నేతలు ఆగ్రహంగా ఉన్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. పదవులు విషయానికి వచ్చేసరికి పవన్ కల్యాణ్ తమను పట్టించుకోకపోవడానికి నాదెండ్ల మనోహర్ చేస్తున్న డైరెక్షన్ కారణమని పలువురు నేతలు నేరుగానే ఆరోపిస్తున్నారు. కొందరు జనసేన కార్యకర్తలు అయితే తాము పవన్ కు అభిమానులమని, జనసేన బలోపేతం చేయడానికి పనిచేస్తామని, కానీ నాదెండ్ల మాత్రం అందుకు విరుద్ధంగా పనిచేస్తూ తనకు అనుకూలంగా ఉన్న వారి పేర్లను మాత్రమే పవన్ కు సిఫార్సు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొందరు నేతలు ఇప్పటికే రాజీనామాలు చేయగా,మరికొందరు తమ రాజీనామాలకు కారణం చెప్పకుండా అధికారంలో ఉండి కూడా పక్కకు తప్పుకుంటున్నారు.

**సోషల్ మీడియాలో...**

ఇది ప్రధానంగా పవన్ కల్యాణ్ పై ఉన్న అసంతృప్తి కన్నా నాదెండ్ల మనోహర్ పైనే అని పార్టీలో సీనియర్ నేత ఒకరు తెలిపారు. నాదెండ్ల మనోహర్ జనసేనలో ఉంటూ తెలుగుదేశం పార్టీ కోవర్టుగా పనిచేస్తున్నారని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఒక కాపు నాయకుడు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్ గా మారింది. నాదెండ్ల మనోహర్ కు పవన్ కల్యాణ్ ఇస్తున్నప్రాధాన్యతను చూసి తాము మాట్లాడలేకపోతున్నామని, గతంలో ఆయన వల్ల ఎంత మంది నేతలు పార్టీని వదిలిపెట్టారన్న విషయం అందరికీ తెలుసునని మరికొందరు గుర్తు చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తమకు ఇవ్వడం లేదని, పార్టీ పదవుల్లోనూ తమకు అన్యాయం జరుగుతుందని వారు ఆరోపిస్తున్నారు.

**నమ్మకమైన నేతగా...**

కానీ నాదెండ్ల మనోహర్ తొలి నుంచి పవన్ కల్యాణ్ కు నమ్మకమైన నేతగా ఉన్నారు. ఆయన రాజకీయ జీవితంలో ఇప్పటి వరకూ ఒక్క మచ్చపడకూడా పడలేదు. అవినీతి ఆరోపణ కూడా లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా పనిచేసిన నాదెండ్ల మనోహర్ చాలా బ్యాలన్సడ్ గా పనిచేశారన్న ప్రశంసలు అందుకున్నారు. అందుకే పవన్ కల్యాణ్ ఇటు రాజకీయ అనుభం, అటు నీతిమంతమైన పొలిటికల్ కెరీర్ ను చూసి ఆయన చెప్పినట్లు నడుచుకుంటున్నారనే వారు కొందరున్నారు. అయితే జిల్లాల్లో పెత్తనం చేస్తున్నారన్న ఆరోపణలపై పవన్ కల్యాణ్ ఆదేశాలను మాత్రమే నాదెండ్ల అమలు చేస్తారంటున్నారు. అందుకే ఆయనపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా పవన్ కల్యాణ్ లైట్ గానే తీసుకుంటారన్నారు.

**నెంబరు టూగా...**

జనసేనలో ఎవరు అవునన్నా కాదన్నా నాదెండ్ల మనోహర్ నెంబర్ 2 అని చెప్పక తప్పదు. నాగబాబు పార్టీలో ఉన్నప్పటికీ ఆయనకు రాజకీయ అనుభవం లేకపోవడంతో నాదెండ్ల చెప్పిన రూట్ లోనే పవన్ వెళతారు. అలాగని రాంగ్ డైరెక్షన్స్ ఇచ్చే పని చేయరు. పవన్ ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఎలాంటి సలహా ఇవ్వరు. పవన్ మనస్తత్వం తెలిసిన నాదెండ్ల మనోహర్ అందుకు అనుగుణంగానే నడుచుకుంటారు. టీడీపీతో సమన్వయం చేసినా అచ్చుగుద్దినట్లు పవన్ చెప్పిన విషయాలను మాత్రమే చెప్పి వస్తారు కానీ అక్షరం పొల్లు పోనివ్వరని కూడా సీనియర్ నేతలు చెబుతుంటారు. అందుకే ఆయనకు అన్ని రకాల ముఖ్యమైన బాధ్యతలను పవన్ అప్పగిస్తారని, ఎవరు ఎన్ని గింజుకున్నా నాదెండ్ల మనోహర్ పై పవన్ ఈగ వాలనివ్వరన్నది మాత్రం అందరూ గుర్తుంచుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

# చంద్రబాబు కియా తెచ్చారు... లోకేశ్ టెస్లా తెస్తారు

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ టెస్లా భారత్ లో రంగప్రవేశం చేయడం దాదాపు ఖాయమైంది. భారత్ లో తన కార్యకలాపాల కోసం ఉద్యోగులను నియమించుకుంటుండడంతో... టెస్లా రాకపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే, భారత్ లో తన ప్లాంట్ ను టెస్లా ఎక్కడ ఏర్పాటు చేస్తుందన్నది ఇంకా తేలలేదు. దాదాపు పెద్ద రాష్ట్రాలన్నీ టెస్లాపై ఆశలు పెట్టుకున్నాయి. ఇటు, టెస్లాను ఏపీకి తీసుకురావాలని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా భావిస్తోంది. టెస్లాకు కావాల్సిన అన్ని అనుకూలతలు ఏపీలో ఉన్నాయని నేతలు చెబుతున్నారు.

ఈ క్రమంలో, ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆసక్తికర ట్వీట్ చేశారు. "చంద్రబాబు కియా తీసుకువచ్చారు... లోకేశ్ టెస్లా తెస్తారు. విజన్ ఉన్న వాళ్లు పాలకులుగా ఉంటే రాష్ట్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా ముందుకుపోతుంది. కియా మనది... టెస్లా కూడా మనదే" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది

ఏపీలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం (మిర్చి) ఏడిపిస్తోందని, మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి కూడా రాక క్వింటాకు రూ.15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే... అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతోందని మండిపడ్డారు. "మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్టు కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతోంది. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే, ఆ లక్షన్నర కూడా రావడంలేదని రైతులు కంటతడి పెడుతున్నారు. కౌలు రైతుకు మరో రూ.50 వేలు అదనంగా నష్టం అంటూ అల్లాడుతున్నారు. రాష్ట్ర రైతులపై కేంద్రానికి నిజంగా ప్రేమే ఉంటే మిర్చి కనీస ధరను రూ.26 వేలుగా ప్రకటించాలి. లేకపోతే, మిర్చి రైతును ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి వెంటనే అమలు చేయాలి. కేంద్రం ఇచ్చే ధరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలి.

ఓవైపు మిర్చి రైతు విలవిల్లాడుతుంటే, మరోవైపు టమాటా రైతులకు తీరని కష్టాలు వచ్చిపడ్డాయి. గిట్టుబాటు ధర లేక, కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాక రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో టమాటా కిలో రూ.15 పలుకుతుంటే... రైతుకు కిలో మీద మూడ్నాలుగు రూపాయలు కూడా రావడంలేదు. వెంటనే టమాటా రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి. టమాటా ధరలు పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి" అంటూ షర్మిల డిమాండ్ చేశారు.

# జగన్ అసెంబ్లీకి వెళుతున్నారు

**జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడంపై క్లారిటీ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి**

**జగన్ అసెంబ్లీకి వెళుతున్నారని చెప్పిన వైవీ సుబ్బారెడ్డి**

**రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి కాబట్టి అసెంబ్లీకి వెళుతున్నారని వెల్లడి**

**జగన్ కు జడ్ ప్లస్ భద్రత కల్పించాలని డిమాండ్**



ఇటీవల గుంటూరు మిర్చి యార్డు పర్యటన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ కు కూటమి ప్రభుత్వం సరైన భద్రత కల్పించలేదని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్న సంగతి తెలిసిందే. వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసీపీ నేతలు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతూ కక్ష సాధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు.

గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లినప్పుడు జగన్ కు సరైన భద్రత కల్పించకుండా, ఆయనకు హాని కలిగించే విధంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. జగన్ ఎక్కడకి వెళ్లినా జడ్ ప్లస్ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు.

జగన్ కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా అవమానపరుస్తున్నారని వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి కాబట్టే అసెంబ్లీకి వెళ్లాలని జగన్ నిర్ణయించారని... ఎవరికో భయపడి అసెంబ్లీకి వెళ్లడం లేదని అన్నారు.

# యూట్యూబర్ కు నాలుగు నిమిషాల్లో ఓకే చెప్పిన సత్య నాదెళ్ల

**క్వాంటమ్ కంప్యూటింగ్ చిప్ తో సంచలనం సృష్టించిన సత్య నాదెళ్ల**

**ఏఐని మించిపోయే టెక్నాలజీతో మైక్రోసాఫ్ట్ ను మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం**

**ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొనేందుకు పెద్దగా ఆలోచించకుండా నిర్ణయం తీసుకున్న వైనం**



బిల్ గేట్స్ మానస పుత్రిక, టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ తో ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన మైక్రోసాఫ్ట్ సంస్థ... సీఈవోగా సత్య నాదెళ్ల వచ్చాక టెక్నాలజీ పరంగా కొత్త పుంతలు తొక్కుతోంది. అందరూ ఏఐ గురించి మాట్లాడుకుంటున్న సమయంలో... సత్యనాదెళ్ల నాయకత్వంలోని మైక్రోసాఫ్ట్ మరింత ముందుకు వెళ్లి 'క్వాంటమ్ కంప్యూటింగ్' లో కీలక మైలురాయిని నమోదు చేసింది. క్వాంటమ్ కంప్యూటింగ్ కు గుండెకాయ వంటి 'గాడ్ చిప్' ను సత్య నాదెళ్ల ఆవిష్కరించడం టెక్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది.

ఇక అసలు విషయానికొస్తే... మైక్రోసాఫ్ట్ సంస్థ క్వాంటమ్ కంప్యూటింగ్ చిప్ ను ఆవిష్కరించిన అనంతరం సత్య నాదెళ్ల ఓ పాడ్ కాస్ట్ కు హాజరయ్యారు. ఈ పాడ్ కాస్ట్ ను ద్వారకేశ్ పటేల్ అనే భారత సంతతి యూట్యూబర్ నిర్వహించాడు. ఈ పాడ్ కాస్ట్ కు హాజరయ్యే ముందు, సదరు యూట్యూబర్ పంపిన ఓ సాధారణ ఈమెయిల్ కు సత్య నాదెళ్ల వెంటనే స్పందించడం విశేషం. ద్వారకేశ్ పటేల్ గతంలో తన యూట్యూబ్ చానల్లో మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్, బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ వంటి వారితోనూ పాడ్ కాస్ట్ లు నిర్వహించాడు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల తన న్యూస్ లెటర్ ను సబ్ స్క్రైబ్ చేసుకోవడాన్ని పటేల్ గుర్తించాడు. దాంతో, ఆయనను కూడా పాడ్ కాస్ట్ కు ఆహ్వానిస్తే ఎలా ఉంటుందని ఆలోచించాడు. వెంటనే... ఓ మామూలు ఈ-మెయిల్ పంపాడు.

"హాయ్ సత్యా... నా న్యూస్ లెటర్ సబ్ స్క్రయిబర్ లిస్టులో మీ ఈ-మెయిల్ ఐడీని చూశాను. మీరు మా పట్ల ఆకర్షితులు కావడం సంతోషదాయకం. నేను నిర్వహించే పాడ్ కాస్ట్ కు రావడం మీకు సమ్మతమేనా? ఏఐ గురించి, మైక్రోసాఫ్ట్ గురించి మీ ద్వారా వినాలనుకుంటున్నాను. వచ్చే పాతికేళ్లలో మీరు ఏం చేయాలనుకుంటున్నారో పాడ్ కాస్ట్ ద్వారా అందరికీ తెలియజేస్తారని ఆశిస్తున్నాను" అంటూ ద్వారకేశ్ పటేల్ తన ఈ-మెయిల్ లో పేర్కొన్నాడు.

అయితే పటేల్ ను సర్ ప్రైజ్ చేస్తూ... సత్య నాదెళ్ల కేవలం 4 నిమిషాల్లోనే అతడి ఈ-మెయిల్ కు బదులిచ్చారు. తాను పాడ్ కాస్ట్ కు వస్తున్నానంటూ రిప్లయ్ ఇచ్చారు. నువ్వు నిర్వహిస్తున్న పాడ్ కాస్ట్ లు సూపర్ గా ఉంటున్నాయి... నాకు బాగా నచ్చాయి అని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. ఈ విషయాన్ని యూట్యూబర్ పటేల్ ఎక్స్ ద్వారా వెల్లడించడంతో అందరికీ తెలిసింది.

# సాధారణ ఎమ్మెల్యేగా జగన్ గేట్-4 నుంచి నడుచుకుంటూ వెళతారా?

- మొదటి పేజీ తరువాయి

స్పీకర్ తనకు ఉన్న అధికారాన్ని ఉపయోగించి... గేట్ నెంబర్ 1 నుంచి వచ్చేందుకు జగన్ కు అనుమతిని ఇస్తారా? అనే దానిపై కూడా చర్చ జరుగుతోంది.

# జగన్ అసెంబ్లీకి వస్తోంది ప్రజలపై ప్రేమతో కాదు: మంత్రి నిమ్మల

**నేడు నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**

**అసెంబ్లీకి రావాలని జగన్ నిర్ణయం**

**ఎమ్మెల్యే పదవిని కాపాడుకునేందుకే అంటూ నిమ్మల విమర్శలు**



ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేడు (ఫిబ్రవరి 24) ప్రారంభం కానున్నాయి. దాదాపు 7 నెలల సుదీర్ఘ విరామం తర్వాత వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీకి రానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. అసెంబ్లీకి రాకుండా జగన్ ఇన్నాళ్లు అజ్ఞాతంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వస్తోంది ప్రజలపై ప్రేమతో కాదని, ప్రజా సమస్యలపై చర్చించడానికి కాదని... తన పదవి పోతోందనే భయంతోనే అసెంబ్లీకి వస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే పదవిని కాపాడుకోవడానికే అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు మోసాలు, దోపిడీ, విధ్వంసానికి పాల్పడ్డారని... అందుకే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా జగన్ ను ఇంటికి సాగనంపారని నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. జగన్ దుర్మార్గపు చేష్టలను ప్రజల గమనిస్తూనే ఉన్నారని అన్నారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం... ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది

- నిన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 14వ కి.మీ వద్ద ప్రమాదం
- కూలిన టన్నెల్ పైకప్పు... చిక్కుకుపోయిన 8 మంది
- ముమ్మరంగా సహాయక చర్యలు... అయినా కనిపించని పురోగతి
- ఆ ఎనిమిది ఇంకా సజీవంగానే ఉన్నారా? అంటూ సందేహాలు



నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి. కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు. ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

# నియంత్రిక సరి లేక నీటి వృధా.. అపరిశుభ్ర వాతావరణం

**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22:** లింగపాలెం మండలం తోచిలక గ్రామపంచాయతీ పరిధిలోని రేగులపాడు ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలకు ఎదురుగా ఉన్న తాగునీటి కొళాయి నుండి నీరు వృధాగా పోతుంది. నీటి వృధా వల్ల తాగునీటి పైపు పరిసర ప్రాంతం బురదమయింగా మారి అపరిశుభ్ర వాతావరణ నెలకొంటుంది. కొన్ని నెలలుగా ఈ సమస్య ఉన్నా సంబంధిత పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. చాలా చోట్ల తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ మాత్రం నిత్యం నీరు వృధాగా పోతున్నప్పటికీ అధికారులు చిన్నపాటి నియంత్రిక ఏర్పాటు చేసి నీటి వృధాను అరికట్టడం లేదని వారు విమర్శిస్తున్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## పరాయి వ్యక్తులకు ఆవాసంగా మండల పరిషత్ పాఠశాల భవనం



**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** లింగపాలెం మండలం జ్యోతిర్లిక గ్రామపంచాయతీ పరిధిలోని రేగులపాడు మండల పరిషత్ పాఠశాలను నాలుగేళ్ల క్రితం మూసివేశారు. ఆ పాఠశాల భవనాన్ని ఆధీనంలోకి తీసుకోవాల్సిన మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడంతో పాఠశాల భవనం పరాయి వ్యక్తులకు నివాస స్థలంగా, సామాన్లు భద్రపరచుకునే గోడౌన్ గా మారింది. పాఠశాలకు చెందిన టాయిలెట్లు ప్రధాన రహదారిపై ఉండటంతో అవి కాస్త నిరుపయోగంగా నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి వాటిని గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఎంఈఓ వివరణ**

ఈ విషయమై లింగపాలెం మండలం విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా పాఠశాల భవనంలో ఎవరు నివాసం ఉండటం లేదని, గోడౌన్ గా ఉపయోగించడం లేదని అన్నారు. అయినా మూసివేసిన పాఠశాలతో మాకేం పని అని వివరణ ఇచ్చారు.

## మండలంలో పడకేసిన పారిశుద్ధ్యం-పట్టించుకోని పంచాయతీ అధికారులు

**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి: 23** మండలంలో పలు గ్రామాల్లో చెత్త చెదారంతో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. ప్లాస్టిక్ కవర్లు మురుగునీటితో దుర్గంధంతో అపారిశుధ్యం తాండవిస్తోంది. దీంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రాపాక పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ చిట్టిబాబు ఆ ఆశ్రమం ఎదుట స్థానికులు చెత్త చెదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వస్తువులు పడేస్తుండటంతో ఆ ప్రాంతం డంపింగ్ యార్డును తలపిస్తోంది. దీనివల్ల దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టూ ప్రక్కన ఉన్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వేసవికాలంలో పెద్ద వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు మరింత వ్యాప్తి చెందే అవకాశం ఉందని దీని వల్ల వ్యాధులు మరింత ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు, తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి భవిష్యత్తులో వ్యాధులు ప్రబల కుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు,



# టేకుబాక గ్రామ ప్రజల దాహార్తిని తీర్చండి





**-ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎక్కడ**

**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 23.**వేసవికాలం మొదలైంది ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు మొదలయ్యాయి.ప్రజల దాహార్తిని తీర్చడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రజలకు త్రాగునీటి ఎదడి మాత్రం తప్పట్లేదు.కూనవరం మండలంలోని టేకుబాకా గ్రామంలోని ప్రజలకు త్రాగు నీరు లేక అల్లాడిపోతున్నారు.ఆ గ్రామంలోని ప్రజలు త్రాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు.ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ మోటార్ చెడిపోయి రెండు నెలలు,చేతిపంపు పనిచేయక వారం రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని,మా దాహార్తిని తీర్చే నాథుడే లేడా అని ఆవేదన చెందుతున్నారు.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నిత్యవసర వస్తువులు ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ పంపిణీ






**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 23.**ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పోచవరం కాలనీలో 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు,ఎస్ డి ఎస్ కోఆర్డినేటర్ నేర్పాటి రవి సమక్షంలో గ్రామస్తులకు రెండు కేజీల కందిపప్పు,సెనగలు,ఐదు కేజీల బియ్యం,రగ్గు,దోమతెరలు, చిన్నారులకు బట్టలు సుమారు లక్ష1.50 వేలు విలువగల నిత్యవసర వస్తువులను అందించారు.అనంతరం పోచవరం స్కూల్ ఆవరణంలో ఉన్న తుప్పలను నరికి,స్కూలు ముందు ఉన్న డ్రైనేజీ కాలువను శుభ్రం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై మాకు అవగాహన కల్పించి మా చేత స్వచ్ఛందంగా మా గ్రామంలో శ్రమదానం చేయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిత్యవసర సరుకులు అందించిన ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి గాంధీబాబు కి కృతజ్ఞతలు తెలిపారు.

## హౌసింగ్ కాలనీ నిర్మాణంలో అన్ని అవకతవకలే



**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**వై రామవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** మండలంలో మంజూరైన హౌసింగ్ కాలనీ నిర్మాణములో కాంట్రాక్టర్లు అవకతవకలకు పాల్పడుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలా లేవని పలువురు ఆరోపిస్తున్నారు.

పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వ మంజూరు చేసిన హౌసింగ్ కాలనీల నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యాంగ నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పది కాలాలపాటు పదిలంగా ఉండే గృహ నిర్మాణంలో నిబంధనల ప్రకారం మెటీరియల్ వాడకుండా నాసిరకం మెటీరియల్ ఉపయోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. హౌసింగ్ కాలనీల నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్లు మెటీరియల్ వాడకంలోనూ, నిర్మాణంలోనూ, నిబంధనలను పాటించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. హౌసింగ్ కాలనీల నిర్మాణానికి ముందుగా నే ఒక్కొక్క కాలనీకి 70 వేల రూపాయలు, సంబంధిత లబ్ధిదారుల నుండి డ్రా చేయించారని అంటున్నారు. అడ్వాన్స్ గా నగదు ఇవ్వడంతో పలువురు చోటా నాయకులు రంగ ప్రవేశం చేసి కాంట్రాక్టర్ల అవతార మెత్తారని స్థానికులు అంటున్నారు. నాసిరకం మెటీరియల్ వాడడం వలన లబ్ధిదారునకు రాబోవు రోజులలో నష్టం జరిగే పరిస్థితిలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు.



ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనల ప్రకారం హౌసింగ్ కాలనీల నిర్మాణాలను పూర్తి చేయించ గలరని పలువురు కోరుచున్నారు.

## అమలాపురంలో కేంద్ర బడ్జెట్ పై మేధావుల సమావేశం






**పాల్గొన్న పలువురు వ్యాపార దిగ్గజాలు, డాక్టర్లు, లాయర్లు,ఇంజనీర్లు**

**అమలాపురం రూరల్, పెన్ పవర్,ఫిబ్రవరి 23:**అమలాపురం ప్రెస్ క్లబ్ హాల్ లో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై మేధావుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని అన్నారు. కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా దేశ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు. యువతను పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేయటానికి ఎంఎస్ఎమ్ఈ లకు 2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించారు. వాళ్లకు ఇచ్చే రుణాలు ఐదు కోట్లు నుంచి 10 కోట్ల వరకు పెంపుదల చేసే ప్రణాళిక సిద్ధం చేశారు అన్నారు. మహిళల అభివృద్ధికి సంబంధించి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రాబోయే రోజుల్లో ఐఐటి స్థాయిల్లో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి అనేక అభివృద్ధి చేయడానికి బడ్జెట్ కేటాయించబడింది. రైతు కిసాన్ పథకాన్ని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచారన్నారు. లక్ష కోట్లు అర్బన్ చాలెంజింగ్ ఫండ్ కింద ఏర్పాటు చేశారు. ఎగుమతులు ప్రోత్సహించడానికి భారత్ ట్రేడ్ నెట్ డిజిటల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఏర్పాటు చేశారు. 2041కి అణు శక్తి, బ్యాటరీస్ తయారు చేయడానికి, 100 గిగావాట్ల విద్యుత్ తయారు చేయడానికి విధులు కేటాయించి ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ప్రాజెక్టులకు 10 లక్షలు కోట్లు మూలధనాన్ని సమీకరించాలని నిర్ణయించారు అన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, జిల్లా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడిద దొరబాబు, వివిధ వ్యాపార సముదాయాల అధ్యక్షులు నల్లా పవన్ కుమార్, గోకర కొండ హరిబాబు, కంచిపల్లి అబ్బులు, మేడిచర్ల త్రినాథ్, వంటెద్దు బాబు, డాక్టర్ వీరా ధన్వంతరీ, మణి కుమారి, మరియు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు మేధావులు పాల్గొన్నారు.



# వి.ఆర్.పురం బి.సి కాలనీ వాసులకు న్యాయం చేయండి.

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఫిబ్రవరి.23:**మండలంలోని వి.ఆర్.పురం బిసి కాలనీ వాసుల గృహాలు 111 కుటుంబాలు లేడర్ సర్వేలో ఉన్నాయని,మిగిలిన 98 కుటుంబాలు లేడర్ సర్వేలో లేవని,పోలవరం సంబందిత అధికారులు చెప్పడంతో నిర్వాసితులు ఆందోళనలో పడ్డారు. ఒకే గ్రామంలో జీవించే ప్రజలను పోలవరం సర్వేలో రెండుగా చేయడం పోలవరం సంబందిత అధికారులకు తగునా? చెప్పండి.బి.సి కాలనీ గ్రామంలో జీవించే ప్రజలు వ్యవసాయ కూలీ,పనులు చేసుకుంటూ తమ తమ పిల్లలను పోషించు కొంటూ జీవనం సాగిస్తారు.రెక్కాడితే డొక్కాడని ప్రజలకు అన్యాయం చేయకుండా పోలవరం స్వరే ద్వారా మాకు న్యాయం చేయాలని,పోలవరం సంబందిత అధికారులను వి.ఆర్.పురం బి. సి.కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# సైబర్ నేరగాళ్లు ఎంచుకుంటున్న కొత్త మార్గాలను తిప్పి కొట్టండి







**ఇన్స్పెక్టర్ ఎమ్ అప్పలనాయుడు**

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 23 :**ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో కళాశాల డిఎఫ్ ఏపీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాకినాడ పోలీస్ శాఖ వారిచే సైబర్ సెక్యూరిటీ మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.కాకినాడ రెండవ పట్టణ పోలీసు వారిచే ఆదిత్య కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎమ్ అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ పట్ల అప్రమత్తంగా ఉంటూ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.సైబర్ నేరగాళ్లు ఎంచుకుంటున్న కొత్త మార్గాలను తిప్పి కొట్టండి అని పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ విషయాన్ని సమాజంలోకి తీసుకువెళ్లాలని, అవగాహన పెంచాలని అన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాలను ఉదాహరణలతో వివరించారు. డిజిటల్ అరెస్ట్ అనే మాట ఫేక్ అని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని , బెట్టింగ్ యాప్ లలో పాల్గొనవద్దని అన్నారు. కళాశాలలో డీఎఫ్ ఏపీ, ఎన్ఎస్ఎస్ ద్వారా తరచుగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను విని అభినందించారు.ఎస్పీ బిందు మాధవ్ సూచనల మేరకు యువతకు" డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ టూ టౌన్ ఎస్ఐలు ,బ్లూ కోట్ కానిస్టేబుల్స్, కళాశాల క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,ఐ గౌరీ ప్రియ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

పలు కేంద్రాలను తనిఖీ చేసిన కాకినాడ ఆర్డీఓ మల్లి బాబు.



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 23 :** జిల్లాలో 12 కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా యంత్రాంగం పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగాయి.12 కేంద్రాల్లో ఉదయం 9379 మంది అభ్యర్థులకు 8167 మంది అభ్యర్థులు హాజరు కాగా 1212 మంది పరీక్షకు హాజరు కాలేదు. 86.06 శాతం, మధ్యాహ్నం 9379 మంది అభ్యర్థులకు గాను 8163 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 1216 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు.85.94 శాతం మంది అభ్యర్థులు పరీక్ష కు హాజరైనారు. ఏపీపీఎస్సీ మెంబర్ సోనీ వుడ్, కాకినాడ అర్ డి ఓ మల్లి బాబు జె.ఎన్.టి.యు, కాకినాడ కేంద్రాలను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కాకినాడ డి.ఆర్.ఓ జె. వెంకటరావు పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అంబర్ పేట గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 23** : భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మలత ఆదేశాల మేరకు మండలంలోని అంబర్ పేట, పాత అంబర్ పేట, పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ విస్తరణాధికారి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో తడిచెత్త పొడి చెత్త ఏవిధముగా వేరు చేసి ఇవ్వలి అనే విషయం గృహిణులకు అవగాహన కల్పించారు.కార్యక్రమములో గ్రామపంచాయితీ కార్యదర్శ, సచివాలయం సిబ్బంది సంపద కేంద్రాల సిబ్బంది మెంబర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమమునకు భీమడోలు మండల విస్తరణాధికారి ఏ.సుందరి హాజరై సదరు పనులను పర్యవేక్షించారు.

## మహా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరించిన ఎమ్మెల్యే నెహ్రూ కుటుంబం





**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 23:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు, జ్యోతుల అనీష్ నెహ్రూ ఆదివారం పుణ్య స్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. అనంతరం శక్తి పీఠం అలోపిమాత టెంపుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక అన్నారు.

# కోడిపందాలపై దాడి

**టీ నర్సాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :**

టి నర్సాపురం శివారు కృష్ణాపురం గ్రామంలో ఆదివారం కోడిపందాలు నిర్వహిస్తున్న ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోడిపందాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జయ బాబు తెలిపారు. వారి వద్ద నుంచి 13 వేల రూపాయలు నగదు తో పాటు ఒక కోడిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ దాడిలో టి నర్సాపురం ఎస్ ఐ జయబాబుతో పాటు సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# మలకపల్లిలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 23:**ప్రభుత్వ ఆదేశాలతో తాళ్లపూడి మండలంలోని గ్రామాల్లో రెండవ రోజు కూడా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మలకపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి పర్యవేక్షణలో తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా ఉంచాలని, తమ పంచాయతీ శానిటేషన్ సిబ్బంది వచ్చి సేకరిస్తారని మైక్ ద్వారా ప్రచారం చేశారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరించి శానిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శితో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రయ్య. సువర్ణ రాజు

**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 23.** బ్రిడ్జ్ వారిని గడగడలాడించిన యోధుడు ద్వారా బంధాల చంద్రయ్య అని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. చంద్రయ్య వర్ధంతి సభ దేవరపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సువర్ణ రాజు మాట్లాడుతూ 1879 రంపచోడవరం విప్లవ తిరుగుబాటుకు నాయకుడు అల్లూరి సీతారామరాజు కంటే 50 సంవత్సరాల ముందు మన్యంలో నే కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్ ఒరిస్సా తెలంగాణ రాష్ట్రాల్లో స్వాతంత్ర ఉద్యమాన్ని మొదలుపెట్టి బ్రిటిష్ వారిని ముప్పు తిప్పలు పెట్టిన మహా యోధుడు చంద్రయ్య అని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉభయగోదావరి జిల్లాల తోపాటు ఏజెన్సీ ప్రాంతాలలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చెయ్యాలనీ రాష్ట్ర



మంత్రి కందుల దుర్గేష్,నాదెండ్ల మనోహర్,నిమ్మల రామానాయుడు, ఎంపీ పురంధేశ్వరిని కోరతాను న్నారు. కార్యక్రమంలో భాగంగా చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాటన్ గణేష్, చప్పటి శివ నాగ ప్రసాద్, నాని, చిన్ని, మధు, తాతబ్బాయి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదేవరపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో చెత్త సేకరణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 23:**జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలంలో రెండవ రోజు కూడా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అన్నదేవరపేట గ్రామములో పంచాయతీ కార్యదర్శి డి.ఎస్.సి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా ఉంచాలని, తమ పంచాయతీ శానిటేషన్ సిబ్బంది వచ్చి సేకరిస్తారని మైక్ ద్వారా ప్రచారం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీహెచ్.రామారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు అభ్యర్ధించిన కూటమి నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 23:**ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అన్నదేవరపేట గ్రామంలో కూటమి నాయకులు ఆదివారం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం తరపున ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. రాజశేఖరంకి ఓటు వేయమని ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, కూచిపూడి గణపతి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు దాడి

**నియోజవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు..**

**దేవీపట్నం,పెన్ పవర్,ఫిబ్రవరి23:** మండలంలో గొందూరు గ్రామంలో వేంచేసి ఉన్న మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారిని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్, నియోజవర్గ పరిశీలకులు చెలిపోయిన శ్రీనివాసరావు దర్శించుకున్నరు.ఆలయ అర్చకులు పూలదండలు సాలువాలతో ఘన స్వాగతం పలికారు. దాడి రత్నాకర్ మాట్లాడుతూ తన చిన్నతనంలో ఈ అమ్మ వారి గుడికి వచ్చి దర్శనం చేసుకునేవారని ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని అదేవిధంగా కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా ప్రసిద్ధిగాంచారని ఆయన అనుభవాలను తెలియజేశారు.ముంపు గ్రామంలో ఉన్న దేవస్థానం పునర్నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు.మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు(బుజ్జి), మండల క్లస్టర్ ఇంచార్జ్%డ%రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాగాపు బాబురావు, నియోజవర్గ టిడిపి మీడియా కోఆర్డినేటర్ కేసవరపు చంద్రకుమార్(పండు), లంక హరి, బిజెపి నాయకులు నడిపూడి భాను శంకర్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు..



# 92 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం లోడ్ తో ఉన్న 4 లారీల సీజ్

- కేస్ నమోదు
- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా వెల్లడి



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 23 :** కాకినాడ పోర్ట్ సమీపంలో బొంబే కట్ట గేట్ వద్ద 92 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం లోడ్ తో ఉన్న 4 లారీలను పట్టుకొని సీజ్ చేసి, 6 %ూ% కేస్ బుక్ చేసినట్లు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 21వ తేదీన పోర్టు సమీపంలోని బొంబే కట్ట గేటు వద్ద 1,ఏపీ 37వై 7849 లారీ లో రా రైస్ 25 మెట్రిక్ టన్నులు,2. ఏపీ 16 టిఎక్స్ 4046 లారీ లో రా రైస్ 25 మెట్రిక్ టన్నులు ,3. ఏపీ 21 టి డబ్ల్యూ9242 వాహనంలో 28 మెట్రిక్ టన్నులు రా రైస్ ,

4. ఏపీ 05 టీ 066 వాహనం లో 14 మెట్రిక్ టన్నుల రా రైస్ గల లారీలను పట్టుకొని 92 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసి 6 %ూ% కేసులు బుక్ చేసి , స్టాక్ ను గోడౌన్ కు తరలించినట్లు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆట్టి ప్రకటనలో వివరించారు.

ప్రస్తుతం దొరికిన రేషన్ బియ్యం వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

# హెల్మెట్ పై అవగాహన ర్యాలీ





**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 23 :**రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో నైట్ హాక్ రైడింగ్ క్లబ్,కాకినాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపిఎస్., సూచనలను మేరకు, కాకినాడ ఎస్డీపివో దేవరాజ్ మనిష్ పాటిల్ పర్యవేక్షణలో ట్రాఫిక్ సిఐ లు యన్. రమేష్, డి రామారావు, ట్రాఫిక్ ఎస్సై లు వారి సిబ్బంది కాకినాడ నైట్ హాక్ రైడింగ్ క్లబ్, ఇంచార్జ్ వి.ఎస్.నిఖిల్ సహకారంతో స్వచ్ఛందంగా వచ్చిన కొంతమంది ప్రజలు చేత హెల్మెట్ అవగాహనా ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. హెల్మెట్ ఉపయోగం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన నిమిత్తం ఈ బైక్ ర్యాలీని నిర్వహించినారు.రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని / నిర్మూలించాలనే ఉద్దేశంతో టూ వీలర్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, బైక్ ల పై ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ వంటివి చేయరాదని, తెలియజేయడం జరిగినది. ఈ బైక్ ర్యాలీని కాకినాడ టౌన్ హాల్ నుంచి ప్రారంభించి - జిలాని- బాలాజీ చెరువు- జడ్పీ సెంటర్ - ఫెలో షిప్ ఎండోమెంట్ - 3 లైట్ జంక్షన్,నూకాలమ్మ టెంపుల్ -టూ టౌన్ బ్రిడ్జి- భానుగుడి నుండి తిరిగి టివిఎస్ షోరూమ్ వద్ద ముగించారు.

## రోడ్డు ప్రమాదంలో మండల బీజేపీ అధ్యక్షులు మృతి.



**పెనుమంట్ర, పెన్ పవర్, ఫిబ్రవరి23:** శనివారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పెనుమంట్ర మండలం బిజెపి అధ్యక్షుడు కర్రి రామకృష్ణారెడ్డి ( 58 )ఆదివారం తణుకు ఆసపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

శనివారం తణుకులో ఒక వివాహ వేడుకకు భార్యతో కలిసి బైకు పై వెళ్లిన ఆయన తిరిగి వస్తుండగా తణుకు మండలం వేల్పూరు వద్ద కుక్కలు వెంటపడంతో బండి మీద నుంచి దంపతులు జారిపడ్డారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ రామకృష్ణారెడ్డిని తణుకు ఆసుపత్రిలో చేర్చారు కాగా చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.

ఇటీవలే ఆయన బీజేపీ మండలం అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయన మృతి పట్ల స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## పిచ్చికుక్క స్వైర విహారం

ఇరువురికి తీవ్ర గాయాలు





**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 23:** మండల కేంద్రమైన గంగవరంలోని ప్రెసిడెంట్ గారి వీధిలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఇరువురి వ్యక్తులను తీవ్ర గాయాలు పాలు చేసింది. ఈ పిచ్చి కుక్క దాడిలో తొమ్మిది సంవత్సరాల వయసుగల పూసం దుర్గాప్రసాద్,38 సంవత్సరాలు వయసుగల మడకం బాబురావు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానిక ప్రాథమిక ఆరోగ్యంద్రానికి తరలించగా వైద్య సేవలు అందించారు. పిచ్చికుక్క వీధిలో తిరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చిన్నారులను అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించండి



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 23:** మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాలూరి సత్యానందం, మెర్ల గోపాల స్వామి,వంటిపల్లి సతీష్,ఈదల సత్తిబాబు,ఈదల సత్యనారాయణ చౌదరి(నల్లబాబు),రామాంజుల శేషగిరి రావు,ఈదల రాంబాబు, అనసూరి నాగారత్నం,దుర్గాదేవి, కేతా రాంబాబు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునీశ్వరుని విగ్రహం ఆవిష్కరణ



**పెనుమంట్ర,పెన్ పవర్,ఫిబ్రవరి-23:** మండలంలోని మార్టేరు గ్రామంలో గుణ్ణం చెరువుగట్టు వద్ద గల దేవంగా విశ్వబ్రాహ్మణ రజక హిందూ స్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా ధ్యాన ముద్రలో ఉన్న మునీశ్వరుని విగ్రహం ఆదివారం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మార్దేరు దేవంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లాడ కుమారస్వామి ,కోశాధికారి రొబ్బి భాస్కరరావు, పిచ్చుక మహేష్, పిచ్చుక పూర్ణ వరప్రసాద్, దేవాంగ పెద్దలు అల్లాడ సూరిబాబు, కొండపల్లి మహేష్, రమేష్ మరియు జాడ శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘం నుండి కొమ్మోజు రమణ, అలుగోలు రాము, ముందూరి రాజేష్, రజక సంఘం నుండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

# లాన్స్ నాయక్ నేతల భీమయ్యకు మానవత ఘన సన్మానం

**పెనుమంట్ర, పెన్ పవర్,ఫిబ్రవరి-23:** మండలంలోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ లో లాన్స్ నాయక్ హోదాలో విధులు నిర్వహిస్తున్న నేతల భీమయ్య మండలంలోని మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఘనంగా సన్మానించింది. సంస్థ నెలవారీ సమావేశం ఆదివారం మార్టేరు మానవతా కార్యాలయంలో అధ్యక్షుడు కర్రి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. 39 సంవత్సరములుగా బిఎస్ఎఫ్ లాన్స్ నాయక్ హోదాలో దేశానికి సేవలు అందిస్తున్న నేతల భీమయ్యని మానవతా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేతల భీమయ్య బిఎస్ఎఫ్ లో లాన్స్ నాయక్ హోదాలో దేశానికి చేస్తున్న సేవలు గుర్తించి రాష్ట్రపతి చేతుల మీదుగా పోలీస్ మెడల్ అందుకోవడం మనకు గర్వకారణమని అన్నారు. జై- జవాన్, జై- కిసాన్ అనే నినాదం నేతల భీమయ్య లాంటి వారు, దేశం సరిహద్దులో, దేశం లోపల ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులను సత్కరించు కోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మానవతా చైర్మన్ కదలి సుబ్రమణ్యం మాట్లాడుతూ దైవ ప్రేరేపితంగా ఏర్పడిన సంస్థ మానవతా సంస్థ అని అన్నారు. సభ్యులు సేవా కార్యక్రమాలు పారదర్శకం గాను పవిత్రం గాను ఉంటాయని అన్నారు. మానవత మండల కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ మాట్లాడుతూ సంస్థ గత 8 నెలల కాలంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే నాలుగు నెలల కాలంలో చేసే కార్యక్రమాలను వివరిస్తూ



నేతల భీమయ్యని సత్కరించుకోవడం నాకు గర్వకారణం అని అన్నారు. సన్మాన గ్రహీత నేతల భీమయ్య మాట్లాడుతూ సామాన్య పేద కుటుంబంలో జన్మించి క్రీడాకారునిగా ఎదిగి దేశ సేవ చేసే అదృష్టం కల్పించిన మార్టేరు గ్రామం ప్రజల మధ్య సన్మానం జరగడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సీనియర్ బాస్కెట్బాల్ ప్లేయర్ సత్తి సుబ్బన్న రెడ్డి, మార్టేరు గ్రామ ఉపసర్పంచ్ కర్రీ వేణుబాబు ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బండి ప్రసాద్, చైర్మన్ కదలి సుబ్రమణ్యం, జాయింట్ సెక్రెటరీ దొంగ జయ దుర్గారావు, మానవతా సభ్యుడు అమృతవాక్కుల సత్యనారాయణ, ఈసీ ఎమర్జెన్సీ చిర్లా వంశీ హరినాధ రెడ్డి, గర్ల్స్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు పడాల శ్రీనివాస్ రెడ్డి, మానవతా రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు మరియు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

# గోకవరంలో ఉచిత చికెన్ మేళా







**జిల్లాలో మొదటి ఉచిత చికెన్ మేళా**

**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 23 :** ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వెంకటేశ్వర హేచరీస్ సంస్థ ఆదివారం మండల కేంద్రం గోకవరంలో ఉచిత చికెన్, ఎగ్ మేళా నిర్వహించారు. స్థానిక శ్రీనివాస థియేటర్ వద్ద నిర్వహించిన ఈ ఉచిత చికెన్ మేళాలో 200కేజీల చికెన్,2000గుడ్లు ప్రజలకు అందజేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన ప్రకారం 70డిగ్రీల సెల్సియస్ కంటే అధిక ఉష్ణోగ్రత వద్ద ఉడిగించిన చికెన్, గుడ్డు తినడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని ప్రకటించిందని దానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వెంకటేశ్వర హేచరీస్ సంస్థ తూర్పుగోదావరి జిల్లాలో మొట్టమొదటి ఉచిత చికెన్ మేళా ఏర్పాటు చేసినట్లు సంస్థ మార్కెటింగ్ మేనేజర్ గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం బ్రాంచి మార్కెటింగ్ సిబ్బంది విజయభాస్కర్, సురేష్ స్థానిక ప్రముఖ చికెన్ వ్యాపారి కర్రి సూరారెడ్డి ఉన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** ఏజెన్సీలో నిరుపేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందించడం అభినందనీయమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు .ఆదివారం జీలుగుమిల్లిలో గన్నమని బాలరాజు కాంప్లెక్స్లో త్రినేత్ర హాస్పటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కూడా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించిన హాస్పటల్ కు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ వైద్య శిబిరంలో కొంతమందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రినేత్ర హాస్పిటల్ వైద్యులు చావల నాగేంద్రబాబు, జీలుగుమిల్లి మండలం జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను, త్రినేత్ర హాస్పిటల్ సిబ్బంది ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముద్రగడను కలిసిన గంగవరం వైసిపి నాయకులు





**కిర్లంపూడి,పెన్ పవర్ ఫిబ్రవరి 23:** మాజీ మంత్రి వైసిపి సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం ను, వైసిపి ప్రత్తిపాడు సమన్వయకర్త గిరిబాబు ను రౌతులపూడి మండలం గంగవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రౌతులపూడి మండలం గంగవరం సర్పంచ్ సైపురెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ముద్రగడ ను ప్రత్తిపాడు వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ను కలసి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ముద్రగడ ను కలసిన వారిలో వాసిరెడ్డి జమీల్ పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## కూటమి అభ్యర్ధికి మద్దతుగా చిక్కాల ప్రచారం



**కాజులూరు,పెన్‌పవర్,ఫిబ్రవరి23:** మండల పరిధిలోని కాజులూరు గ్రామంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఆదివారం ఎన్నికల బ్యాలెట్ నమూనా పత్రాలను పంపిణీ చేసి ఓటర్లను అభ్యర్థించారు.పట్టభద్రులు ప్రతీ ఒక్కరూ పేరాబత్తుల రాజశేఖరానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రతీ ఒక్కరూ కూటమి అభ్యర్థి విజయానికి సహకరించాలని ఆయన సూచించారు.కూటమి అభ్యర్థి విజయం తథ్యం అని పేర్కొన్నారు.ఆయనతోపాటు కాజులూరు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు యాళ్ళ వెంకటరమణ, కాజులూరు నీటి సంఘ డిసి కృష్ణ చైతన్య, మండల జనసేన ప్రచార కమిటీ అధ్యక్షులు చోడిశెట్టి శ్రీనివాస్,కాజులూరు నీటి సంఘం అధ్యక్షులు యాళ్ల సత్యనారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ పెంటపాటి పెద్ద రాజు,వినాయక స్కూల్ ప్రిన్సిపాల్ కిషోర్, జనసేన నాయకులు సలాది నానాజీ , యాళ్ల కాసులు,చాగంటి స్వామి సుందర రావు,నామా విష్ణు చక్రం,నామ రమేష్,పుల్లెపు నాని,పడాల పాండు రంగారావు,డ్రాయింగ్ మాస్టార్, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడను కలిసిన దాడిశెట్టి రాజా



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 23:** మాజీ మంత్రి, సీనియర్ వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం ను, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆదివారం ముద్రగడ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముద్రగడ ఇంటికి చేరుకున్న దాడిశెట్టి రాజా కు ప్రత్తిపాడు నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఎదురెల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజను ముద్రగడ అభినందించారు. అనంతరం ముద్రగడ ఏర్పాటు చేసిన అల్పాహార విందును స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఆయన వెంట నాగం దొరబాబు, నాగం గంగబాబు, ఎం సత్యన్నారాయణ, కీర్తి బాలకృష్ణ, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## కూటమి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి -ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం పెన్ పవర్ ఫిబ్రవరి 23.** కూటమి ప్రభుత్వం బలపరిచిన గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని ఓటు వేసి గెలిపించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కోరారు. కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయాన్ని కోరుతూ ఎమ్మెల్యే ఆదివారం గోపాలపురంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేట్ వాటర్ ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోటే సాధ్యపడుతుందన్నారు రాష్ట్రంలో స్వర్ణాంధ్ర పాలన రావాలంటే కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రొంగల సత్యనారాయణ, కూనపోము ప్రసాద్, భూ రెడ్డి వాసు, వడ్లమూడి రమేష్, కొర్లపాటి రాము, ఉండవల్లి దుర్గాప్రసాద్, పడమటి శ్రీను, దుగ్గిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ని కలిసిన సువర్ణరాజు



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 23.**
రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పి ఏ,కృష్ణ తేజను జనసేన గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.కృష్ణతేజ ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చారు.విషయం తెలుసుకున్న సువర్ణరాజు నాయకులతో కలిసి వెళ్లి తేజకు భగవద్గీత అందచేశారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాసరావు,ఫణి,వీరేంద్ర ఉన్నారు.

# ఎం.పీ కలిశెట్టి అప్పలనాయుడు కామెంట్స్

## ప్రజా సమస్యలు పై ప్రతిపక్షం కోసం జగన్ అ సెంబ్లీ కి వెళ్తే ప్రజలు హర్షిస్తారు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :**ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎం.పీ కలిశెట్టి అప్పలనాయుడు కామెంట్స్ కూటమి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక లో పా కలపాటి రఘువర్మ కు మద్దతు ఇచ్చింది. రఘు వర్మ గెలుపుకు కూటమి పార్టీలు కృషి చేస్తున్నా యి.మంచి వ్యక్తి రఘువర్మ కు ఉపా ధ్యాయులు మద్దతు ఇవ్వాలి.జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ కి వస్తారని ప్రకటన చేయడాన్ని స్వాగ తిస్తున్నా ము.అసెంబ్లీ కి వెళ్లి ప్రజా సమస్యలు పై జగన్ ను ప్రతిపక్షం కోసం జగన్ అసెంబ్లీ కి వెళ్తే ప్రజలు హర్షించారు.గత ఐదు సంవత్సరాలలో ప్రకృతి వనరులను నాశనం చేసి నందుకు జగన్ , వై సీపీ ఎమ్మెల్యే లు అసెంబ్లీ లో ప్రజలకు క్షేమాపన చెప్పాలి.జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి దోపిడీలపై అసెంబ్లీ లో చర్చ జరగాలి.గత ఐదే ళ్లలో వైసీపీ చేయని పనులను కూటమి ప్రభు త్వం చేస్తుం ది.గడిచిన ఐదేళ్లలో పోల వరం ప్రాజెక్ట్ ను నిర్వీ ర్యం చేశారు.కూటమి ప్రభు త్వానికి వస్తున్న పేరు ప్రతిష్టలు చూసి వైసీపీ నాయకులు ఓర్వ లేకపోతున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రా కుండా అడ్డుకోవాలని ప్రత్యేక వ్యూహంతో జగ న్ ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది.

## కూటమి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచండి

- పాకలపాటి రఘువర్మ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయండి
- వార్డులో ఉపాధ్యాయులను కలిసిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)





**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 23:**మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధిలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ గణేష్ నగర్ లో రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను కలిసి వారి అమూల్యమైన ఓటును కూటమి బలపరిచిన అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ కు మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కోరారు. అనంతరం సాయంత్రం వార్డ్ పార్టీ కార్యాలయం నందు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వార్డ్ లో ఉన్న ఉపాధ్యాయులను కలిసి కుటమీ అభ్యర్థికి వారి అమూల్యమైన ఓటును వేయించే విధంగా కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జనసేన వార్డు అధ్యక్షులు శిరసపల్లి కనకరాజు, బీజేపీ నాయకులు బోండా యల్లాజీ, సీనియర్ నాయకులు పావడ రమణమూర్తి, సిరసపల్లి బాబురావు, జీవి రమణ, దుప్పాడ రమణమూర్తి, బొడ్డ ప్రకాష్,జోసెఫ్, జాన్ రమేష్, దాలయ్య, చొప్పా నూకరాజు,భాస్కరరావు, శ్రీరామ్ మూర్తి, భాగ్యలక్ష్మి, నాగేశ్వరరావు, బొండా పైడ్రాజు, సైకిల్ షాప్ రాజు, పివీయన్ మూర్తి, బోండా శ్రీను,వెంకట్, కణితి నాగేశ్వరరావు, తారకేస్ రెడ్డి,పాల్, జనసేన నాయకులు కర్రి నరసింగరావు, నూకరాజు, శ్రీధర్, సూరిఅప్పారావు మరియు కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రఘువర్మను ఎమ్మెల్సీగా గెలిపించండి.

టిడిపి అరకు ఇన్చార్జి, ఏ పి ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర.



**అరకులోయ పెన్ పవర్ 23:**పాకలపాటి రఘువర్మను గెలిస్తేనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని టిడిపి అరకు ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. అరకులోయలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఆయన పర్యటించి ఉపాధ్యాయులు, అధ్యాపక, ఆచార్య మిత్రులను కలిసి వర్మను గెలుపునకు కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు. నిజాయితీపరులు, ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి రఘువర్మను పెద్దల సభలో పంపిస్తే అందరికీ మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రతి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్య మిత్రులంతా మొదట ప్రాధాన్యత ఓటును రఘువర్మకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన నొప్పి చేశారు. ఈ కార్యక్రమంలో

పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, ఎంపీటీసీ కుమార్, త్రినాథ్, వెంకట్ రావు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు,పాల్గొన్నారు.

## లబ్ధిదార్ల పేర్లను ముందుగా నమోదు చేస్తేనే నూతన గృహాలు మంజూరు సాధ్యం .

ఎంపీడీవో, హౌసింగ్ అధికార్లు అదేశాలు.




**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 22:** అల్లూరి జిల్లా కొయ్యూరు మండల పరిధిలో అర్హత గల గిరిజన లబ్ధిధారులు ప్రధాన మంత్రి ఆవాస యోచన గృహ నిర్మాణ పథకం 2-0 లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే గృహాల కొరకు ఆయా గ్రామాల్లో లబ్ధిదారులేవరైనా ముందుగా తమ పేర్లను నమోదు చేసుకుంటేనే నూతన గృహాలు మంజూరు చేయటం సాధ్యం అవుతుందని మండలాభివృది అధికారి ఎస్ కె వి ప్రసాద్, హౌసింగ్ ఏ ఈ గోవింద్ లు తెలిపారు. ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాల్లో ఇంతవరకు సర్వే చేసిన గృహ నిర్మాణ శాఖ జాబితా లో పేర్లు లేని వారు ఇకపై కొత్త ఇల్లు కట్టుకోవాలనే యోచిస్తే అలాంటి లబ్ధిదారులేవరైన ఇళ్ళు నిర్మించేందుకు ముందుకు వస్తే ప్రస్తుతం గ్రామాల్లో ఇళ్ల నిర్మించుకునే వారి పేర్లు నమోదుకు,సచివాలయ ఇంజినీరింగ్ , వెల్ఫేర్ అసిస్టెంట్స్ జరిపే కొత్త ఇళ్ల నమోదులో తమ పేర్లు విధిగా అయి ఉంటేనే కొత్త గృహాలను మంజూరు చేయటం జరుగుతుందని ఎంపీడీవో ప్రసాద్, హౌసింగ్ ఏఈ గోవింద్ లు ఈ ప్రకటన లో పేర్కొన్నారు. మండలంలో ఉన్న 33 పంచాయితీల్లో ఏ గ్రమంలోనైన నూతన గృహాలు నిర్మించుకునే ఉద్దేశం ఉంటే తప్పక తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ , ఏ ఈ గోవింద్ లు తెలియజేసారు.

## నాయుడుపాలెంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట....





- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చింతకాయల పద్మావతి...
- మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్.....



**నాతవరం పెన్ పవర్ (ఫిబ్రవరి 23):** ఏపీ పురం గ్రామంలో కీర్తిశేషులు ఆచంట గోవిందరావు సీతామహాలక్ష్మి,ఆచంట బాపిరాజు దుర్గాంబ,కురిచేటి గౌరీ శంకర వెంకట జగన్నాథరావు కామేశ్వరమ్మ ఆశీస్సులతో ఆచంట రాధాకృష్ణ మురళి శ్రీమతి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ రేజేటి రామానుజాచార్యులు నిర్వహణలో తేదీ 23న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులచే,వేదమంత్రాలతో, హెూమాలతో విగ్రహ ప్రతి చేశారు.దీనికి పది లక్షల రూపాయలతో విగ్రహాన్ని తమిళనాడు రాష్ట్రం మహాబలిపురం నుండి తీసుకొచ్చి ప్రతిష్టాపన చేశారు. అనంతరం భారీ అన్న సమారాధనలో భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణమూర్తి,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు,మాజీ సర్పంచ్ పారుపల్లి రామచంద్రరావు,సర్పంచ్ పైల రమేష్ నాయుడు,ఆలయ నిర్వాహకులు ఆచంట అవినాష్ వారి కుటుంబ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా శివరాత్రి మహెూత్సవాలకు శివాలయాల్లో ముమ్మరంగా ఏర్పాట్లు.



**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 23:**మహా శివరాత్రి పురస్కరించుకుని మండలంలో ఉన్న పలు శివాలయాల్లో జాతర, ప్రత్యేక పూజలు నిర్వహణకు ఆలయ ధర్మ కర్తల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ మేరకు కొయ్యూరు లో వేలసి ఉన్న శ్రీ మల్లిఖార్జున స్వామి శివాలయం వద్ద మూడు రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు, జాగరణ, అన్న సమరాధన నిర్వహణ కు ఆలయ ధర్మ కర్త ఎంవివి ప్రసాద్, ప్రతినిధులు అనిశెట్టి చిరంజీవి తదితరులంతా ఇక్కడ ఆలయం వద్ద ముమ్మరంగా భక్తుల సౌకర్యాల కోసం, ప్రత్యేక పూజలు, అభిషేకాలపై ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర దిశ నది స్నానంగా ప్రసిద్ధి పొంది, దేవతలు సైతం అలనాటి నుండీ పూజలు గావించిన పురాతన శివాలయం గా పేరొందిన పేద మాకవరం వద్ద శివాలయం లో మహా శివరాత్రి మహెూత్సవాలు, వారం రోజుల పాటు జాతర ఉత్సవాల నిర్వహణకు ఆలయ ధర్మ కర్త లోకుల యాదిగిరేశ్వరావు , పలువురు ముఖ్య ప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలు జరిపేందుకు ముమ్మరంగా ఆలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ వారం రోజుల పాటు తిరునాళ్ళు జరిపేందుకు , ప్రత్యేక పూజలు, నది స్నానాల నిర్వహణ, భక్తులకు సౌకర్యాలు, భోజనకల్పనకు రెండు రోజులుగా నిర్వహణ చేస్తున్నారు.

## విద్యావ్యవస్థలో సమూలమైన మార్పు కై కూటమి అభ్యర్థి విజయం ఆవశ్యం



**గాజువాక: పెన్ పవర్, ఫిబ్రవరి 23**:రాష్ట్రంలో వైకాపా పాలన లో విద్యా వ్యవస్థని భ్రష్టు పట్టించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు. విమర్శించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ హక్కుల పై ఉక్కు పాదం మోపి పైశాచిక ఆనందం పొందిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అని గాజువాక శాసనసభ్యుడు ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దుయ్యబట్టారు గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీచర్స్ ప్రతినిధులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. నారా చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో నరేంద్ర మోడీ సహకారంతో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఉపాధ్యాయ హక్కులను పరిరక్షిస్తూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర గ్రాడ్యుటి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి గారు మాట్లాడుతూ. నితికి నిబద్ధతకు ఏపీ టీఎఫ్ అభ్యర్థి రఘువర్మ నిదర్శనం అన్నారు. వైసిపి అరాచకాలు ఎదురొడ్డి ఉపాధ్యాయ హక్కులకే నిరంతరము పోరాటం చేసిన వ్యక్తి రఘువర్మ ని అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి బలిపర్చిన రఘువర్మ ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిప్స గౌరవాధ్యక్షుడు పాలవలస భాస్కరరావు. గాజువాక నియోజకవర్గం జిప్స గౌరవ అధ్యక్షుడు భీమిరెడ్డి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి శ్రీర షణ్ముఖరావు. ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ. ఏ టి యు నాయకులు భాస్కరరావు. టిడిపి ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్. నాయకులు నల్లూరు సూర్య నారాయణ. గోమాడ వాసు. సింగూర్ అనంతు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో టీచర్లు పాల్గొని రఘువర్మ కి సంఘీభావం తెలియజేశారు

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

- నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి న
- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి





**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :**ఏ.పీ.పి.ఎస్సీ వారి ఆధ్వర్యంలో ఆదివారం ని ర్వహించిన గ్రూప్-02 సర్వీసు పరీక్షల సంద ర్భము గా, నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించిన నగర పోలీసు కమీషనర్ డా.శం ఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. నగరంలో ఆదివారం గ్రూప్- 02 సర్వీసు పరీక్షల పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది , పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలు మొత్తం డ్రోన్లతో పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగి నది, పరీక్షలు ప్రశాంతముగా ముగిసే విధ ముగా అన్ని పరీక్ష కేంద్రాలలో పకడ్బందీగా పో లీసు బందోబస్తు ఏర్పాటు చేసి, మాల్ ప్రాక్టీస్ వంటి సంఘటనలు, ఇతర అపశృతులు జరగ కుండా స్వయముగా పర్యవేక్షిస్తూ, అభ్యర్థులు పరీక్షలు సజావుగా వ్రాసే విధముగా అధికారు లు మరియు సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదే శాలు జారీ చేశారు.

## ప్రజా సేవలో తిరుగులేని నేత ఎర్రన్నాయుడు



- గాజువాక తెదేపా కార్యాలయంలో ఎర్రన్నాయుడు 68 వ జయంతి
- నివాళులు అర్పించిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా,ఎమ్మెల్సీ చిరంజీవిరావు

**గాజువాక:- పెన్ పవర్ ఫిబ్రవరి 23:**ప్రజాసేవలో నిబద్ధత,నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడని అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు కితాబునిచ్చారు.పాత గాజువాక తెదేపా కార్యాలయంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు 68 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్న ఎర్రన్నాయుడు సేవలను స్మరించుకుందామని తెలిపారు.ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు ఎర్రన్నాయుడు అని పేర్కొన్నారు.ప్రజాసమస్యలపెై ఆయన స్పందించే విధానం, అనేక క్లిష్టమెైన సమస్యలపెై పోరాటం నేటి తరానికి ఆదర్శనీయం అని అన్నారు.రాష్ట్రానికి, తనని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే బలమెైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదంటూ ఢిల్లీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో బీసీ విభాగం అధ్యక్షుడు తమిరె శివ ప్రసాదరావు,అనంతలక్ష్మీ,సింగూరు అనంత్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అవధానం హరి హరనాథ్ శర్మ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ప్రోటోకల్ సహాయ కార్యనిర్వహణ అధికారి వేంపలి రాంబాబు వారికి స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయ పూజల్లో పాల్గొన్నారు. వారికి ప్రోటోకాల్ ఏఈఓ వెంపలి రాంబాబు మరియు పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వామి వారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.





# కన్నబాబుని శుభాకాంక్షలు తెలిపిన పేడాడ రమణి కుమారి





**ఎన్ఏడి, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** విశాఖపట్నం మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో – ఆర్డినేటర్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కన్నబాబుని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకటకుమారి,అరకు పార్లమెంటు సభ్యురాలు తనుజా రాణి, మాజీ డిప్యూటీ సీఎం శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పాల్గొన్నారు.



## కురసాల కన్నబాబుని గజమాలతో సత్కరించిన వైసిపి నాయకులు



**విశాఖపట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** విశాఖ, జీవీఎంసీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన కురసాల కన్నబాబుని శాలువ కప్పి, గజమాలతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాజీ మంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మరియు మాజీ మంత్రి, విశాఖ జిల్లా ఇంచార్జ్ గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో విశాఖ వైఎస్సీపీ వెస్ట్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయ ప్రసాద్, విశాఖ భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనివాస్ రావు, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ దేవన్స్ రెడ్డి, నార్త్ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే రాజు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 66వ వార్డ్ కార్పొరేటర్ మొహ్మద్ ఇన్రామ్ మరియు వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్ అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా మళ్ళాశివ, ఉమా, విజయ్, గౌరీ, మధు, వర్మ తదితరలు పాల్గొన్నారు.

## శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి శ్రీకాకుళంకు చెందిన నూకాలు సూర్య కాంతం రూ.101116లునగదు రూపంలో పిఆర్వో ఆఫీసు నందు ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి వెంపలి రాంబాబుకి అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు ఆర్ వరాహనరసింహం పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కు మద్దతుగా ప్రచారం



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 23 :-**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకుడు ఆనందరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉపాధ్యాయులు గృహాల వద్దకు వెళ్లి రఘువర్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు ఆనంద్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. టిడిపి ఏపీటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి రఘు వర్మను ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలంటే రఘువర్మ గెలుపు అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్పారావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF)

**పెన్ పవర్ విశాఖ ఫిబ్రవరి 23:** ఈరోజు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం అల్లిపురం సిపిఐ కార్యాలయం లో పి.శేఖర్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.
ఈ సందర్భం గా జిల్లా సమితి కొన్ని తీర్మానాలను ఆమోదించడం జరిగిందని జిల్లా కార్యదర్శి యు.నాగరాజు తెలిపారు.
ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్స్ ప్రక్రియ అరికట్టాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోతున్న పీజీ కామన్ ఎంట్రన్ టెస్ట్ తో పాటు ప్రైవేట్ పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో 77 రద్దు చెయ్యాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని
తెలిపారు.అలాగే విద్యార్థులను చైతన్యం చేసేందుకు విశాఖ వేదికగా మే నెలలో విద్య, వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇప్పటికే ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం గతంలో విద్యార్థులకు మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విద్యార్థుల సమస్యలు తీర్చకుండా ఇదే వైఖరి అవలంబిస్తే విద్యార్థులను చైతన్యం చేసి ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి హేమానంద్, మౌనిక,ఉపాధ్యక్షులు కిరణ్,అభి,కోశాధికారి భవాని ,కార్యవర్గ సభ్యులు కంజీర సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.



**పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** ఈ రోజు సీనియర్ లీడర్ మార్డుపూడి పరదేశి రాష్ట్ర వై సి పీ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గం అనుబంధ విభాగాల.వై ఎస్ ఆర్ సి పీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడిగా నియమితులు అయిన సందర్భంగా గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దేవన్ ను ఘనంగా సన్మానించారు.. వై ఎస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం స్టీల్ ప్లాంట్ లో వై ఎస్ ఆర్ యూనియన్ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నాయకులకు పదవులు వరిస్తాయనివస్తాయని . కష్టాన్ని గుర్తించి వై ఎస్ ఎస్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షుడు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్ నాద్ ,తిప్పల నాగిరెడ్డి,తిప్పల దేవన్ రెడ్డి కి మార్పుడి ధన్యవాదములు తెలిపారు.. రాబోయే రోజుల్లో పార్టీ కోసం మరింతగా పని చేసి పార్టీ గెలుపు కృషి చేస్తానని అన్నారు

అనంతరం గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి నియోజకవర్గం ఎస్సి నాయకులు,మిత్రలు,తదితరులు మార్డుపూడి పరదేశి గార్ని ఘనంగా సన్మానిచడం జరిగింది ఈ కార్యక్రమం లో గంట్యాడ గురుమూర్తి,మాటూరి శ్రీనివాస్ రావు,గంట్యాడ గోవింద్ రాజు,గంగులూరి రోజరాణి,కొయ్య భారతి,ఇతలపాక మంగరాజు,నేలపాటి శ్యాం బాబు గోందేశీ శ్రీనివాస్ రెడ్డి,,గాలి నూకరాజు,అండిబోయన అప్పారావు ,మార్డుపూడి రాములు,యల్లబిల్లి ప్రకాష్,,గోందేశీ వెంకటరమణరెడ్డి పిట్టా రెడ్డి ఎస్ రాజారావు ,గోందేశీ అప్పలరెడ్డి,కాకినాడ పెంటరావు,వాసా అప్పలరెడ్డి,కణితి వెంకటరావు,టేకేటి వెంకటరమణ,కణితి శివ ,కణితి మహేష్,, వంగలపూడి, శ్రీనివాస్ కణితి రమణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు





**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అవధానం హరి హరనాథ్ శర్మ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ప్రోటోకల్ సహాయ కార్యనిర్వహణ అధికారి వేంపలి రాంబాబు వారికి స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయ పూజల్లో పాల్గొన్నారు. వారికి ప్రోటోకాల్ ఏఈఓ వెంపలి రాంబాబు మరియు పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వామి వారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.



## వెన్నెల పాలెం రామాలయానికి లక్ష రూపాయలు విరాళం...



**నాతవరం పెన్ పవర్ (ఫిబ్రవరి 23):** మండలంలో గల వైడి. పేట పంచాయతీ వెన్నెల పాలెం గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నూతనంగా నిర్మించిన రామాలయానికి మర్రిపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ నందిపల్లి కొండ,నందిపల్లి రాంబాబు జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక బీసీ రోడ్లో గల హజరత్ బాబా సయ్యద్ మదీనా షా ఔలియా రహమతుల్లాహి 68వ గంధనోత్సవం ఘనంగా నిర్వహించారు

- ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు



**గాజువాక : పెన్ పవర్,ఫిబ్రవరి 23:** పారిశ్రామిక ప్రాంతం గాజువాక బీసీ రోడ్డులో బాబా సయ్యద్ మదీనా షా 68వ ఉరుసు గందోత్సవ కార్యక్రమములు జరిగినవి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి సంవత్సరము గాజువాకలో ముస్లిం సోదరులు హిందువులు అంతా కలిసిమెలిసి జరుగుతున్న ఈ ఉరుసు కార్యక్రమంలో విచ్చేసిన భక్తులకు బాబా వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ,ఇక్కడ ముస్లిం సోదరులు జరుపుకుంటున్న ఈ ఉరుసు కార్యక్రమంలో సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని పల్లా అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మొహమ్మద్ ఇమ్రాన్ మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ 66వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ముర్తజ, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాదుల శ్రీను, గోమాడ వాసు,ఉమ్మడి విశాఖ జిల్లా నూర్ భాషా దూదేకుల బిసి ముస్లిం సంఘం ప్రధాన కార్యదర్శి 70 వార్డు టిడిపి మైనారిటీ అధ్యక్షుడు రెహమాన్ ,దర్గా కమిటీ అధ్యక్షులు అన్సర్ వలి, ముస్లిం నాయకులు హాఫిజ్, మదీనావలి, నన్న, మౌలాలి, జాంగిర్, రిజ్వాన్, జావేద్, జాన్ బాషా, రంజాన్ అలీ, అన్సర్ వలి ,మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ఎ.న్డీ.ఏ ప్రభుత్వం ఇది

- వికసిత భారత్- 2047 లక్ష్యంగా భారత్ ను
- అభివృద్ధి చెందిన దేశంగా రూపకల్పన చేసే బడ్జెట్
- విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు వేగవంతం గా చర్యలు
- కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం , ఫిబ్రవరి 23** :ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో సబ్ కా సాత్ – సబ్ కా వికాస్ – సబ్ కా విశ్వాస్ ల క్ష్యంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్న తి ధ్యేయంగా కేంద్రం బడ్జెట్ రూపొందించడం జరిగిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ స హాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఆదివారం విశాఖపట్నంలోని హెూటల్ రాక్డేల్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షు లు ఎమ్. పరశురామరాజు అధ్యక్షతన కేంద్ర బడ్జెట్ పై మేధావుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేం ద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్ర ముఖ తెలుగు కవి రాసిన దేశమంటే మట్టి కదా య్ దేశమంటే మనుషులోయ్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం తెలుగువారికి గర్వకారణం అని బడ్జెట్లో అన్ని రకాలుగా సమతుల్యత పాటిస్తూ రైతులు మ హిళలు, యువకులు, మధ్యతరగతి, ఉద్యోగు లకు అభ్యున్నతికి భారీగా కేటాయింపులు చేశారన్నారు. మోడీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయలు ప్రతి ఏడాది నష్టం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ లెక్కచేయకుండా 12 లక్షల ఆదాయం వచ్చే వారికి సైతం పన్ను నుండి మినహాయింపు ఇవ్వటం జరిగింది అన్నారు. రాజకీయ ప్రయోజనాలకు కాకుండా దేశ ప్రయోజనాలకే బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. విద్య, వైద్యం కు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ లో రైతు లకు పెద్ద పీట వేసిన రైతుల పక్షపాతి ఎన్డీఏ ప్రభుత్వం అని కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షలకు పెంచడం వల్ల 8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరు తోంది అన్నారు. యూరియా, డి ఎ పి లను పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తూ రైతులకు అందించ డం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విద్య కు అ ధిక ప్రాధాన్యత ఇస్తోందని 2014 వరకు దేశంలో 51 వేల ఎంబిబిఎస్ సీట్లు ఉంటే గత పది సం వత్సరాల్లో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య లక్ష పదివే లకు పెంచడం జరిగిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో మరో 75 వేల మెడికల్ సీట్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు అన్నారు. దేశవ్యాప్తంగా 18 ఎయిమ్స్ ఆసుపత్రులు నెలకొల్పితే ఒకటి ఆంధ్ర ప్రదేశ్ కు ఇచ్చారు అని, రాష్ట్రానికి అనేక ప్రాజె క్టులను కేంద్రం మంజూరు చేసింది అని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత రైల్వే లో విప్లవాత్మక మార్పులు తీసు కువచ్చారు అని రైల్వే బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ కు పెద్ద ఎత్తున కేంద్రం కేటాయింపులు ఇచ్చారని, అమరావతికి కొత్త రైలు మార్గానికి 2500 కోట్లు మంజూరు చేయగా విశాఖ రైల్వే డివిజన్ కా ర్యాలయంకి అనుమతులు ఇవ్వటమే కాకుండా పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకుం టున్నామన్నారు. త్వరలో విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుం దని, అమరావతి నిర్మాణానికి నిధులు, పోలవ రం వేగవంతంగా పూర్తి చేసేందుకు కేంద్రం నిధు లు మంజూరు చేసిందని అన్నారు. ప్రతి ఒక్కరి సొంతింటి కళ నెరవేర్చాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టిం దన్నారు. ఎన్డీఏ పాలనలో భారతదేశం కుంభ కోణాల రహిత దేశంగా మారిందని గత ప్రభు త్వాల హాయంలో భారీ కుంభకోణాలు రోజు బయటపడ్డాయి అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర పథకాలు రాష్ట్రంలో నత్తన డకన సాగయని, వైసీపీ ప్రభుత్వం సహకరించక పోవడంతో రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ పూర్తి కాలేదు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు పూ ర్వం వైభవం తెచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేసే ఉద్దేశం కేంద్రానికి లేదని అందుకే ఎవరు ఊహించనీ విధంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరు ద్ధరణకు 11,440 కోట్లు ప్రత్యేకంగా కేంద్ర ప్రభు త్వం ఇచ్చిందన్నారు.ఈ సమావేశంలో ఎమ్మె ల్యే, బిజెపి శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మె ల్సీ మాధవ్, వివిధ రంగాలకు చెందిన ప్రము ఖులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుండి నిధులు మంజూరు కు విశేషంగా కృషి చేసిన కేంద్రమంత్రి వర్మను విశాఖ చెందిన వివిధ సంఘాల నాయకులు ఘనంగా సత్కరిం చి కృతజ్ఞతలు తెలిపారు

## జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఫిబ్రవరి 23** :ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం విశాఖపట్ట ణం జిల్లాలో నిర్వహించిన గ్రూప్–2 ప్రధాన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. అభ్యర్థులంతా ఆయా కేంద్రాల్లో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాశారు. పరీక్షకు రెండు రోజుల ముందు జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకుం ది. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. నిర్దే శిత సమయానికి అభ్యర్థులంతా కేంద్రాలకు చేరుకోవటం కనిపించింది. ఉదయం 6.30 గంటలకే లైజన్ అధికారులు సంబంధిత మెటీరి యల్ తో కేంద్రాలకు చేరుకున్నారు. ఏపీపీఎస్సీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ముం దుస్తు చర్యలు చేపట్టారు. అన్ని రకాల నిబంధ నలు పాటిస్తూ పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ ల నుంచి పోలీసు భద్రత నడుమ పరీక్షా కేంద్రా లకు తరలించారు. అధికారులు తీసుకున్న నిర్ణయాలు, చేసిన పటిష్ట ఏర్పాట్ల ఫలితంగా జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్ – 2 ప్రధాన పరీక్ష అత్యంత ప్రశాంత వాతావరణంలో ము గిసింది.కంట్రోల్ రూమ్ ల ద్వారా పర్యవేక్షణ, తగిన చర్యలు,గ్రూప్–2 ప్రధాన పరీక్షను సజా వుగా, విజయవంతంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తగిన చర్య లు తీసుకున్నారు. ఒక రోజు ముందుగానే జా యింట్ కలెక్టర్ అన్ని కేంద్రాల తాలూక పరిస్థి తులను తెలుసుకొని జిల్లా కలెక్టర్ కు నివేదిం చారు. ముందు రోజు రాత్రి జరిగిన ఆందోళనల నేపథ్యంలో సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్లతో పర్యవేక్షణ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి డ్రోన్లను ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ సాయంతో పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటమే కాకుండా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అన్ని పరీక్షా కేంద్రాలను కెమెరాలతో అనుసం ధానం చేస్తూ డ్యాష్ బోర్డుతో కూడిన కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా పరిస్థితిని సమీక్షించిన జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఎప్పటికప్పుడు కలెక్టర్ కు నివేదించారు. ఉదయం వచ్చిన వారిలో 21 మంది మధ్యా హ్నం గైర్హాజరు,గ్రూప్–2 ప్రధాన పరీక్షకు జిల్లాలో మొత్తం 11,030 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు జరిగిన తొలి పేపర్ కు 9,391 (85.14 శాతం) మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 3.00 నుంచి 5.30 గంటల వరకు జరిగిన రెండో పేపర్ కు 9,370 (84.95 శాతం) మంది హాజరయ్యారు. ఉదయం వచ్చిన వారిలో 21 మంది అభ్యర్థులు మధ్యాహ్నం జరిగిన పరీక్షకు హాజరుకాలేదు. కొమ్మాది చైతన్య ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం ఒక అభ్యర్థి బీపీ తగ్గటంతో అస్వస్థకు గురయ్యారు. అధికారులు వెంటనే స్పందించి పోలీసు భద్రత నడుమ సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.వివిధ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పరీక్షల నిర్వ హణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ ఆదివారం ఉదయం ఏ.యూ ఇం జనీరింగ్ కాలేజీ మెయిన్ బ్రాంచ్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఏయూలోని న్యూ క్లాస్ రూమ్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని, జైల్ రోడ్డులోని డిగ్రీ మహిళా కళాశాల, సీతంపే ట పరిధిలోని బీవీకే, ప్రిజమ్ కళాశాలల్లో ఏర్పా టు చేసిన కేంద్రాలను సందర్శించి అక్కడ పరి స్థితిని పరిశీలించారు.

# డ్రోన్స్ తో నేరాలకు చెక్ పెడుతున్న జిల్లా పోలీసులు





- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
- శివార్లలోని నిశిత ప్రాంతాలపైన, రద్దీ ప్రాంతా ల్లోను,
- పండగల్లో నిఘా పెట్టేందుకు డ్రోన్ని వినియోగిస్తు న్న జిల్లా పోలీసుశాఖ
- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో నేరాల
- నియంత్రణకు డ్రోన్స్ ను వినియోగిస్తున్న జిల్లా పోలీసులు
- ఈవ్ టీజింగ్స్, చైన్ స్నాచింగ్స్, ఓపెన్ డ్రింకింగు,
- కోడి పందాలను నియంత్రించుటకు డ్రోన్స్ వినియోగిస్తున్నామన్న జిల్లా ఎస్పీ
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, ఫిబ్రవరి 23** :జిల్లాలో నేరాలను నియంత్రించుటలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న శివారు ప్రాంతాలను, రద్దీ ప్రాంతాల్లోను, పండగల్లో నిఘా పెట్టేందుకు, ఈవ్ టీజింగు, ఓపెన్ డ్రింకింగ్, కోడి పందాలను, చైన్ స్నాచిం గ్స్ ను నియంత్రించేందుకు డోన్స్ ను వినియోగి స్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 23న అన్నారు.జిల్లాలో నేరాలను నియంత్రించు టకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, డ్రోన్స్ ను వినియో గించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు గా జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగత నాలు, రద్దీ ప్రాంతాలు, కోడి పందాలు, ఓపెన్ డ్రింకింగ్, పేకాటలు, వాహనాల రాకపోకలు, పండగల్లో రద్దీని క్రమబద్ధీకరించేందుకు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాల ను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ ను పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, మహిళలపై దాడులను నియంత్రించేందుకు, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేం దుకు డ్రోన్స్ ను వినియోగించి, నేరాలను కట్టడి చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపా రు.విజయనగరం పట్టణంలోని జె.ఎన్.టి.యు., కలెక్టరేట్ జంక్షన్, కే.ఎల్. పురం, మయూరి కూడలి, ఆర్టీసి కాంప్లెక్స్, రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్స్, తోటపాలెం, బాలాజీ జంక్షన్ వంటి ప్రాంతాలను, కళాశాలల వద్దకు వన్ టౌన్ పో లీసుల ఆధ్వర్యంలో డ్రోన్స్ ను పంపి, ఆయా ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేసామని ఈవ్ టీజింగు, చైన్ స్నాచింగ్స్, ఇతర నేరాలు జరగ కుండా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.అదే విధంగా, విజయ నగరం, బొబ్బిలి, చీపురుపల్లి సబ్ డివిజను ప్రాంతాల్లో రహదారి ప్రమాదాలు జరిగేందకు అవకాశమున్న బ్లాక్ స్పాట్స్, ఇతర నేరాలైన చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, పేకాటలు, కోడి పందాలు, పండగల్లో రద్దీని క్రమబద్ధీకరిం చేం దుకు ఇతర నేరాలు జరిగేందుకు అవకాశము న్న ప్రాంతాలకు పోలీసుల ఆధ్వర్యంలో డ్రోన్స్ ను పంపి, ఆయా ప్రదేశాలపై నిఘా ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో డ్రోన్స్ ను వినియోగిస్తూ ఓపెన్ డ్రింకింగు చేసిన వారిపై 3400 కేసులు, మద్యం సేవించిన వాహనాలు నడిపిన వారిపై 907 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన గ్రూపు 2 మెయిన్ పరీక్షలు





- గ్రూపు 2 అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా
- రద్దీ ప్రాంతాల్లో డ్రోన్స్ తో ట్రాఫిక్ రెగ్యులేషను చేసిన జిల్లా పోలీసులు
- గ్రూపు 2 మెయిన్స్ నిర్వహించే పరీక్ష కేంద్రాల
- వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా
- జిల్లాఎస్పీ ఆదేశాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును స్వయం గా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 23 :** ఎపిపిఎస్సీ గ్రూపు 2 మెయిన్ పరీక్షలు నిర్వహిం చిన జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్ర వరి 23న తెలిపారు. గ్రూపు 2 పరీక్షను వాయి దా వేయాలని అభ్యర్థులు నిరసనలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.విజయ నగరం జిల్లాలో ఎపిపిఎస్సీ గ్రూపు2 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తున్న జె.ఎన్.టి.యు., సీతం, ఎం.వి.జి.ఆర్.పి.జి. కాలేజ్, ఎం.ఆర్.ఫార్మశీ, ఎం.ఆర్.అటానమస్, శ్రీ చైతన్య డిగ్రీ, ఆర్.కే. డిగ్రీ, గాయత్రీ డిగ్రీ, లెండీ, ఎ.జి.ఎల్. కళాశాలల వద్ద పటిష్ట బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐ స్థాయి అధికారితో సహా ఇతర సిబ్బందితో పటి ష్ట బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. పరీక్షా కేంద్రాలను 7రూట్లుగా విభజించి, ఒక్కొక్క రూ టులో ఒక సిఐని పర్యవేక్షణ అధికారిగా నియ మించి, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమని స్తూ ,భద్రత చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాలకు పేపర్లు తరలింపు, పరీక్ష పూర్తయిన తరువాత పేపర్లును స్ట్రాంగు రూంకు తరలించేందుకు ఆర్మ్ పోలీసులను నియమించామ న్నారు. పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్, ఫోటో స్టూడియోలను పరీక్ష ముగిసే వరకు మూసివేయించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మఫ్టీలో పోలీసులను నియమించి, ఎప్పటికప్పు డు పరిస్థితులను గమనించామని, అభ్యర్థుల ను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే వారిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించామన్నారు. పరీ క్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీసు జరగకుండా పరీ క్షలకు ఇన్విజిలేషనుగా నియమించిన అధికారు లు, అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువు లు, మొబైల్ ఫోనులు తీసుకొని పరీక్షా కేంద్రాల కు వెళ్ళకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీ క్షా కేంద్రాలకు చుట్టు ప్రక్కల ప్రాంతాలను డ్రోన్స్ నిఘా పెట్టామన్నారు. పరీక్షా కేంద్రాలకు వెళ్ళే మార్గాల్లో అభ్యర్థులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రాకపో కలు, రద్దీని డ్రోన్స్ పర్యవేక్షించామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయడంతో గ్రూపు 2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ము గిసాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.




ఈ గ్రూపు 2 మెయిన్స్ పరీక్ష నిర్వహణను విజ యనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యం లో సి.ఐలు ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు,సి. హెచ్.షణ్ముఖరావు,ఈ.నర్సింహమూర్తి, ఎన్.వి. ప్రభాకరరావు, బి.లక్ష్మణరావు,జి.రామకృష్ణ, ఆర్ఐ టి.శ్రీనివాసరావు మరియు పలువురు ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది భద్రత విధులను నిర్వహించారు.

# బౌద శివాలయంలో శివరాత్రి మహోత్సవాలు :-



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 23 :-** చింతపల్లి మండలం కిటుముల పంచాయితీ బౌడ గ్రామంలో ప్రసిద్ధిగాసిన శివాలయం మండలంలో ఇటువంటి శివాలయం ఎక్కడ లేదు అటువంటి శివాలయానికి భక్తులు సోమవారం నుంచి బుధవారం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రతిరోజు ఆలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చన, హెూమాలు నిర్వహించబడతాయన్నారు. ప్రతిరోజు భక్తుల కోసం అన్న సమారాధన ఏర్పాటు చేశామన్నారు. యావన్మంది భక్తులు ప్రత్యేక పూజలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# షమీ చెత్త రికార్డ్.. తొలి ఓవర్ లోనే 11 బంతులు




**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ వేదికగా పాకిస్థాన్ తో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫి పోరులో భారత్ కు తొలి ఓవర్ కలిసి రాలేదు. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన పాకిస్థాన్ కు తొలి ఓవర్ లోనే 6 పరుగులు వచ్చాయి. ఇందులో ఏకంగా 5 వైడ్ల రూపంలో వచ్చినవే.

తొలి ఓవర్ లో బంతిని స్వింగ్ చేసే ప్రయత్నంలో మహమ్మద్ షమీ ఎక్కువగా వైడ్స్ వేశాడు. దాంతో, తొలి ఓవర్ లోనే 5 పరుగులు ఎక్స్ట్రాల రూపంలో రావడంతో ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహానికి గురయ్యారు. మొత్తంగా షమీ ఓవర్ పూర్తి చేయడానికి 11 బంతులు వేయవలసి వచ్చింది. ఈ క్రమంలో భారత పేసర్ ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డేల్లో తొలి ఓవర్ పూర్తి చేయడానికి అత్యధిక బంతులు విసిరిన బౌలర్ అయ్యాడు. తొలి ఓవర్ పూర్తి చేయడానికి 11 బంతులు తీసుకున్నాడు. అంతకుముందు ఇర్ఫాన్ పఠాన్, జహీర్ ఖాన్ కూడా 11 బంతులు తీసుకున్నారు.

అంతకుముందు ఈ మ్యాచ్ లో భారత్ టాస్ ఓడిపోయింది. టాస్ గెలిచిన పాక్ కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ భారత్ ముందు భారీ టార్గెట్ చేస్తామని చెప్పుకొచ్చాడు. ఓపెనర్లుగా ఇమామ్ ఉల్ హక్ తో పాటు బాబర్ అజామ్ బ్యాటింగ్ కు వచ్చారు.

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు యువ ఓపెనర్ సైమ్ అయూబ్ గాయపడగా.. టోర్నీ తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ పై ఫీల్డింగ్ చేస్తూ ఫకర్ జమాన్ గాయపడ్డాడు. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే సెమీస్ కు చేరుకుంటుంది. మరోవైపు పాక్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

# హై వోల్టేజ్ మ్యాచ్.. హాజరైన మంత్రి లోకేశ్, డైరెక్టర్ సుకుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయి వేదికగా జరుగుతున్న భారత్– పాకిస్తాన్ మ్యాచ్‌కు తెలుగు ప్రముఖులు బాగానే హాజరయ్యారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, మెగాస్టార్ చిరంజీవి, ఎంపీ కేశినేని చిన్ని, ఫిల్మ్ డైరెక్టర్ సుకుమార్ సహా మరికొందరు సందడి చేశారు. చిరంజీవి సాధారణ డ్రెస్‌లోనే ఉండగా.. లోకేష్, కేశినేని చిన్ని, సుకుమార్, అతని కుటుంబ సభ్యులు టీమిండియా జెర్సీలు ధరించి ఉన్నారు.

**250కి అటు.. ఇటుగా..**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్ మందకొడిగా బ్యాటింగ్ చేస్తోంది. 40 ఓవర్లు ముగిసేసరికి 5 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. ప్రస్తుతం సల్మాన్ ఆఘా(15), ఖుష్దిల్ షా(8) క్రీజులో ఉన్నారు. ఇంకా 10 ఓవర్ల ఆట మిగిలి ఉంది. పాకిస్తాన్ స్కోర్ 250 వరకు అంచనా వేయొచ్చు. అంతకుముందు 47 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన దాయాది జట్టును కెప్టెన్ రిజ్వాన్(46), సౌద్ షకీల్(62) గట్టెక్కించారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. బాబర్ ఆజాం(23), ఇమామ్ ఉల్ హక్(10) నిరాశ పరిచారు.

# బ్యాటింగ్‌లో తడబడిన పాకిస్థాన్.. టీమిండియా ముందు డీసెంట్ టార్గెట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ: దుబాయ్ వేదికగా పాకిస్థాన్ తో జరుగుతున్న గ్రూప్ మ్యాచ్ లో భారత బౌలర్లు సత్తా చాటారు. ప్రత్యర్థి పాకిస్థాన్ ను ఒక మాదిరి స్కోర్ కే పరిమితం చేశారు. టీమిండియా బౌలర్లు సమిష్టిగా బౌలింగ్ చేయడంతో 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. టాపార్డర్ బ్యాటర్ సౌద్ షకీల్ 68 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ 46 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ కు మంచి ఆరంభం లభించింది. ఇమామ్ ఉల్ హక్(10), బాబర్ అజామ్(23) తొలి వికెట్ కు 50 బంతుల్లో 41 పరుగులు జోడించారు. వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో ఔట్ కావడంతో పాకిస్థాన్ కష్టాల్లో పడింది. ఈ దశలో జట్టును ఆదుకునే బాధ్యత కెప్టెన్ రిజ్వాన్, సౌద్ షకీల్ తీసుకున్నారు. మొదట తడబడిన వీరిద్దరూ.. ఆ తర్వాత భారత బౌలర్లపై ఆధిపత్యం చూపించారు. మూడో వికెట్ కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్ ను చక్క బెట్టారు.

ఈ దశలో భారత బౌలర్లు ఒక్కసారిగా విజృంభించారు. దీంతో 14 పరుగుల స్వల్ప వ్యవధిలో 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత ఖుష్దిల్ షా, అఘా సల్మాన్ 35 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సల్మాన్ తో పాటు పాక్ లోయర్ ఆర్డర్ విఫలమైనా చివరి వరకు క్రీజ్ లో ఉండి ఖుష్దిల్ షా (38) పాక్ స్కోర్ ను 240 పరుగులకు చేర్చాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్య రెండు వికెట్లు తీసుకోగా.. అక్షర్ పటేల్, జడేజా, హర్షిత్ రాణాలకు తలో వికెట్ దక్కింది.



## పార్వతి తిరువోతు క్లాసిక్ వైట్ చీరలో మెరిసిపోయింది

# రాజా సాబ్.. మాళవిక అందుకే చేస్తుందట!



కేరళ కుట్టి మాళవిక మోహనన్ గురించి అందరికీ తెలిసిందే. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ వేట మూవీతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ.. రెండో సినిమా దళపతి విజయ్ తో చేసే ఛాన్స్ కొట్టేసింది. లోకేష్ కనగరాజ్ తీసిన మాస్టర్ మూవీతో చారు పాత్రలో నటించి అందరినీ ఓ రేంజ్ లో మెప్పించింది.ఆ తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లిన మాళవిక.. యుద్ధ సహా వివిధ సినిమాల్లో యాక్ట్ చేసి ఆకట్టుకుందనే చెప్పాలి. రీసెంట్ గా పా రంజిత్ దర్శకత్వం వహించిన తంగలాన్ మూవీతో కోలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చిన మాళవిక.. ఆదివాసీ మహిళ ఆరతి రోల్ లో నటించి ఆకట్టుకుంది. సింపుల్ గా చెప్పాలంటే అదరగొట్టేసింది.ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంది మాళవిక. కోలీవుడ్ లో కార్తీ సర్దార్ లో నటిస్తోంది. మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీలో కీలక పాత్రలో కనిపించనుంది. మాలీవుడ్ లో మోహన్ లాల్ మూవీలో నటించనుంది. ఇప్పుడు తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రాజా సాబ్ లో యాక్ట్ చేస్తోంది.కామెడీ అండ్ హారర్ జోనర్ లో మారుతి దర్శకత్వం వహిస్తున్న రాజా సాబ్ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. శరవేగంగా మూవీ షూటింగ్ జరుగుతుండగా.. 2025లోనే రిలీజ్ కానుంది. అయితే సినిమాలో మాళవిక మోహనన్.. ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తున్న విషయం అందరికీ తెలిసిందే.అయితే మాళవిక రాజా సాబ్ చేయడానికి గల కారణాన్ని రీసెంట్ గా వివరించింది. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న రాజా సాబ్ స్పెషల్ మూవీ అని చెప్పిన ఆమె.. అంతా తన రోల్ ఉంటుందని చెప్పింది. నార్మల్ గా స్టార్ హీరోల సినిమాల్లో స్క్రీన్ టైమ్ తక్కువగా ఉంటుందని అనింది.కానీ రాజా సాబ్ లో మాత్రం ప్రారంభం నుంచి చివరి వరకు ఉంటుందని.. అందుకే చేస్తున్నట్లు పేర్కొ అదే సమయంలో సినిమాపై మంచి హోప్స్ కూడా పెట్టుకున్నట్టు తెలుస్తో హిట్ ను అందుకునేందుకు సిద్ధంగా ఉందట. మరి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సినిమా.. ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి హిట్ అవుతుందో.. మాళ మెప్పిస్తుందో వేచి చూడాలి.



## పూజా చోప్రా రొమాంటిక్ వాలెంటైన్స్ వైబ్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com